31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు : 8

## మద్యం విందులో....మిగిత వారిపై చర్యలు ఏవి....?



చురకలు విలేఖరి,జగిత్యాల, నవంబర్, 17 : జగిత్యాల విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం నాడు రాత్రి మద్యం సేవించిన సంఘటనలో ముగ్గురు ఉద్యోగులను ఉన్నత అధికారులు సస్పెండ్ చేయగా మిగిలిన వారిపై చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.విధ్యుత్ సబ్ స్టేషన్‌లో విధి నిర్వహణలో ఉన్నా ఉద్యోగులు మద్యం సేవించడం,ఈ సంఘటనలో అదే కార్యాలయంలో మరో గదిలో మద్యం సేవిస్తున్న ఏ,ఎల్,యం.లపై స్థాయి ఉద్యోగులు మద్యం సేవించగా ఆ దృశ్యాలు బయటకు రాకపోవడంతో పై స్థాయి ఉద్యోగు లు తప్పించుకున్నట్లు కార్యాలయం సిబ్బంది గుసగుసలా డుకొంటున్నారు. సస్పెండ్ కు గురైన ఉద్యోగులు మద్యం సేవిస్తున్న పక్క గదిలోనే మిగిత వారు మద్యం సేవించి నట్లు తెలిసింది.అదే కార్యాలయంలో మరి కారులో మద్యం సామాగ్రి తో ఒకే సారి విందు నిర్వహించడం జరిగిందని సమాచారం. కాగా ఉన్నత ఆధికారులు ఈ సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు మద్యం పార్టీ నిర్వహించిన వారి పేర్లు బయట పడే అవకాశాలు ఉన్నాయని ఉద్యోగులు పేర్కొంటున్నారు.

## పొగమంచు తీవ్రత దృష్ట్యా వాహనాలను జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 17 : శీతాకాలం దృష్ట్యా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుం డటంతో ఉదయం మరియు రాత్రి వేళల్లో రహదారులపై పొగమంచు అధికంగా ఏర్పడుతుందని, దీనివల్ల ముందున్న వాహనాలు స్పష్టంగా కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని,అన్ని వాహన దారులు తప్పనిసరిగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. సోమ వారం ఎస్పీ మాట్లాడుతూ పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు వాహన వేగం తగ్గించుకోవాలని, ఆవశ్యకమైతే రోడ్డు పక్కకు ఆపి పరిస్థితి మెరుగుపడిన తర్వాతే ప్రయాణం కొనసాగించాల న్నారు.హెడ్ లైట్లు,ఫాగ్ ట్లు ఆన్ చేసి ప్రయాణించాలని,హెడ్లై లైట్లు హై-బీమ్లో పెట్టకుండా లో-బీమ్లో ఉపయోగించాల న్నారు.ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలని, ఆకస్మికంగా బ్రేక్ వేయడం ప్రమాదాలకు దారితీస్తుందని, పొగమంచు ఉన్నప్పుడు ఓవర్టేక్ చేయడం అత్యంత ప్రమాదకరమని, ఎదురుగా లేదా పక్కన ఉన్న వాహనా లు స్పష్టంగా కనిపించకపోవడంతో ఓవర్టేక్ ప్రయత్నాలు తీవ్ర పరిణా మాలకు దారితీయవచ్చున్నారు. పొగ మంచు అధికంగా ఉన్న సమయం లో మీ వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ పార్క్ చేయవద్దని, ఒకవేళ రోడ్డు పక్కన పార్క్ చేయాల్సి వస్తే ఇండికేటర్ల ను ఆన్ చేయాలని, రోడ్ భే, పెట్రోల్ బంక్ వంటి సురక్షిత ప్రదే శాల్లో ఆగడం మంచిదన్నా రు. రోడ్డుపై జీబ్రా లైన్లు,

2లో

## జోరుగా వడ్డీ దందా

◆ డబ్బులు చెల్లించకుంటే ఇల్లు కబ్జా
◆ దాడులకు పాల్పడుతున్న వడ్డీ వ్యాపారులు
◆ జిల్లాలో రోజుకు లక్షల్లో వ్యాపారం
◆ అప్పులకు వడ్డీలు కట్టలేక చితికిపోతున్న చిరు వ్యాపారులు
◆ స్పందించని ఉన్నతాధికారులు




చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 17: తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ ఫైనాన్సర్ల నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ జిల్లా అధికారులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా పరిధిలో ప్రైవేట్ ఫైనాన్సర్లు, వడ్డీ వ్యాపారులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా రోజుకు లక్షల రూపాయలు గడిస్తున్నారు. అయితే వడ్డీ వ్యాపారులు, ఫైనాన్సర్లు ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

-2లో

## 'షీ-లీడ్స్' స్ఫూర్తి : మహిళా బ్లూ కోల్ట్స్ విప్లవం

◆కరీంనగర్‌లో వినూత్న పోలీసింగ్



చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , నవంబర్ 17 : 'మేమున్నాం' అనే ధైర్యాన్ని, భరోసాను కేవలం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నారు కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లోని మహిళా పోలీసులు. పోలీసు శాఖలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం వినూత్నమైన 'షీ-లీడ్స్' శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం ఆఫీస్ విధులకే పరిమితం కాకుండా, మహిళా పోలీసులను 'విజిబుల్ పోలీసింగ్'లో ముఖ్య భాగస్వామ్యం చేసేందుకు వారికి 'బ్లూ కోల్ట్స్' విధులు కేటాయించడం, ఈ ఆలోచన ఇప్పటికే సత్ఫలితాలనిస్తోంది. ప్రజలకు భద్రతపై మరింత దృఢమైన నమ్మకాన్ని కల్పించడంలో మహిళా బ్లూ కోల్ట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు.అయితే క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా మహిళా పోలీసులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని సీపీ తెలిపారు.

**క్షేత్ర స్థాయిలో ఎదుర్కొనే సవాళ్లకు సమగ్ర శిక్షణ**

'పోలీసు శాఖలో విధులు నిర్వహించాలంటే శారీరక ధృడత్వంతో పాటు మానసికంగా కూడా ధృడంగా ఉండాలని, మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నపుడే ప్రజలను రక్షించగలం' అని సీపీ గౌష్ ఆలం ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ నినాదానికి అనుగుణంగానే, దాదాపు 100 మంది మహిళా పోలీసులకు (షీ టీమ్స్ సభ్యులతో సహా) రెండు దశల్లో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.కరాటే (అన్ ఆర్మ్డ్ కంబాట్ కోర్స్): ఆత్మరక్షణ విద్యలో సుశిక్షితులుగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని,

2లో

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా ఓరిసన్



చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 : విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ అంశాల పట్ల సమగ్ర అవగాహన కల్పించాలని మరియు వాటిలో నైపుణ్యం పొందే విధంగా చేయూతనివ్వాలని తద్వారా మన సమాజంలో చాలా గొప్పగా ఉంటారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సృజనాత్మకంగా నిర్వహించినటువంటి "ఒరిస్సన్" కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మరియు అంశాలలో పట్టు సాధించే విధంగా సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచి స్తూ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక రకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తున్నదని మరియు వాటిలో పాల్గొనేం దుకు ప్రోత్సాహంతో పాటు ప్రశంస పత్రాలను అందిస్తున్నామని వారు చెప్పారు.విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా చక్కగా వర్ణించాలని మరియు పట్టు సాధింపచేయాలని వారు సూచించారు.ప్రధానంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైన రంగాలలో శిక్షణ ఇప్పించాలని మరియు వనరుల ను కల్పించి ఎప్పటికప్పుడు పరిశీలించి సమన్వయంతో వారి పిల్లలని ఉత్తమం గా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా భాగంగా పాఠశాలలో చాలా చక్కగా ఆలయాల ప్రాము ఖ్యత,న్యూట్రిషన్ విశిష్టత, సాంస్కృతిక వైభవం, ఆరోగ్యకర మైన అనారోగ్యమైన ఆహారం, మొబైల్ అవేర్నెస్, అల్ఫోర్స్ కైండ్నెస్ వాల్ అల్ఫోర్స్ ట్రైన్, జంక్ ఫుడ్ నష్టాలు, హెల్తీ ఫుడ్ ప్రభావాలు తదితర అంశాల పట్ల చాలా చక్కటి అవగాహన కల్పిం చామని వారు చెప్పారు వివిధ రకాల వస్తువులతో క్యాంపస్‌ను చక్కగా అలం కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొగమంచు తీవ్రత దృష్ట్యా వాహనాలను జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**సైన్బోర్డులు కనిపించకపోవచ్చని గుర్తుంచుకొని అత్యంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, బైక్ రైడర్లు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని, పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా చూసి, అవసరమైతే వాహనాలు పూర్తిగా ఆగేవరకు వేచి ఉండాలన్నారు. హైవేలపై ప్రయాణించే వారు ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని బయలుదేరాలని, బస్సులు, లారీలు, ఆటోలు వంటి పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలన్నారు. శీతాకాల రాత్రుల్లో పొగమంచు వల్ల దృష్టి తగ్గడం సహజమని, ప్రతి డ్రైవర్ ఓర్పు, అప్రమత్తత, నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలని ఎస్పీ సూచించారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 17 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## లింగాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..ఒకరికి తీవ్ర గాయాలు

**-ద్విచక్ర వాహనం చెరుకు రసం బండి కి ఢీకొని నాగంపేట వాసికి గాయాలు**

**-సకాలంలో స్పందించిన 108 సిబ్బంది**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 17 :** గంభీరావుపేట మండలం లింగాపూర్ గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం చెరుకు రసం బండి కి ఢీకొనడంతో గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన కొంగరై ప్రశాంత్ (24) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.గంభీరావుపేట మండలం కు చెందిన 108 అంబులెన్స్ సిబ్బంది, ఈఎంటీ (EMT) సతీష్ మరియు పైలట్ సాయికృష్ణ, త్వరగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు.వారు గాయపడిన ప్రశాంత్ ను అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఆలస్యం చేయకుండా బాధితుడిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ప్రశాంత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్టూడెంట్స్ క్లబ్ విధానం రాష్ట్రానికి స్ఫూర్తి దాయకం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, అన్ని రంగాల్లో వారు రాణించేందుకు కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్టూడెంట్స్ క్లబ్బుల ఏర్పాటు విధానం రాష్ట్రానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విధానాన్ని రాష్ట్రమంతా అమలు చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. జిల్లాలోని 172 పాఠశాలల్లో ఏర్పాటు చేసిన, స్నేహిత, ఈకో స్పోర్ట్స్, కాన్షియస్ నెస్, రిటరల్లి ల్యాథర్న్ క్లబ్బులలో సభ్యులుగా ఉన్న 2566 మంది విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ టీ షర్టులను, బ్యాడ్జీలను అందించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 578 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు.కళాభారతిలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు టీ షర్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన క్లబ్బుల విధానం ద్వారా విద్యార్థుల్లో లీడర్ షిప్, ప్రశ్నించే తత్వం పెరుగుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలను వారు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటారని తెలిపారు.ఈకో క్లబ్ విధానం ద్వారా వ్యవసాయం,అనుబంధ రంగాలు, మార్కెటింగ్ పై విద్యార్థులకు అవగాహన వస్తుందని, తద్వారా వారు భవిష్యత్తులో రాణించే అవకాశం ఉందని తెలిపారు.డ్రగ్స్,ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండాలని, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ డ్రాపౌట్స్ ను తగ్గిస్తున్న జిల్లా కలెక్టర్ ను, విద్యాశాఖ అధికారులను అభినందించారు. విద్య, వైద్య అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందజేస్తామని, మరిన్ని సిఎస్ఆర్ నిధులను తెప్పించి అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు.ప్రతి ఏడాది తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తానని,ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫీజు తానే చెల్లిస్తానని వెల్లడించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలల కు గ్యాస్ స్టవ్‌లు, కుక్కర్లు అందజేస్తామని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న జిల్లా కలెక్టర్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రతి క్లబ్ విద్యార్థికి ప్రత్యేక బాధ్యత ఉందని తెలిపారు.స్నేహిత క్లబ్ ద్వారా బాలికల అభివృద్ధి,లైంగిక వేధింపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.క్రీడారంగ అభివృద్ధికి స్పోర్ట్స్ క్లబ్,మాదకద్రవ్యాల నిరోధానికి కాన్షియస్నెస్ క్లబ్బులు ఎంతగానో దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. ఇంగ్లీష్ భాషతో పాటు పలు భాషల్లో పట్టుకోసం లిటరల్లీ లాంథర్న్ క్లబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.తద్వారా టెడ్ టాక్స్ షోలో జిల్లాకు చెందిన 14మంది అంతర్జాతీయ న్యూయార్క్ వేదికపై నిలిచారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ, ఎల్పిజి కనెక్షన్లు, పరీక్ష ఫీజు చెల్లింపు ద్వారా విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు .పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన ఈ 5 క్లబ్బులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు రాణించాలని అన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రమంత్రి, జిల్లా కలెక్టర్ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించు కోవాలని తెలిపారు.డిఈఓ మొండయ్య,విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ , కృపారాణి, ఎంఈఓలు పాల్గొన్నారు.

# 'షీ-లీడ్స్' స్ఫూర్తి...

**మొదటి పేజీ తరువాయి...**వీరు తమను తాము రక్షించుకోవడమే కాక, ఆపదలో ఉన్న పౌరులకు రక్షణ కల్పించేలా వీరికి శిక్షణ అందిస్తున్నామన్నారు.నిరసనకారుల నిర్వహణపై శిక్షణ: ధర్నాలు, నిరసనల్లో ముఖ్యంగా మహిళా నిరసనకారులను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మెళకువలుపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.ఈ సున్నితమైన అంశాలను ఎలా సమర్థంగా,మానవీయంగా నిర్వహించాలో నేర్పిస్తున్నామన్నారు. మానసిక ఒత్తిడి అధిగమనం: కఠినమైన క్షేత్ర స్థాయి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు,పోలీసులకు మానసిక ధృడత్వాన్ని పెంచేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామని సీపీ తెలిపారు.

**భరోసాకి కొత్త అర్థం**

క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు,ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా ఈ శిక్షణ మహిళా పోలీసులను సన్నద్ధం చేస్తోంది.విధి నిర్వహణలో నిరంతర అప్రమత్తత అవసరమని, నేర్చుకున్న ఈ అంశాలను అవసరమైతే తప్పకుండా ఉపయోగించుకోవాలని సీపీ మహిళా పోలీసులకు సూచించారు. కరీంనగర్ పోలీసు కమీషనరేట్ తీసుకున్న ఈ 'షీ-లీడ్స్' చొరవ, మహిళా శక్తిని కేవలం కార్యాలయానికే పరిమితం చేయకుండా,ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారికి మరింత దగ్గరయ్యేలా చేస్తుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు.మహిళా బ్లూ కోల్ట్స్ బృందం వీధుల్లో తిరుగుతుంటే, తమకు రక్షణ ఉందనే ధైర్యం,ఆత్మవిశ్వాసం ప్రజల్లో మరింత పెరుగుతాయని సీపీ అభిప్రాయ పడ్డారు.ఈ వినూత్న సంస్కరణ ద్వారా కరీంనగర్ పోలీసు శాఖ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలనిస్తుందని సీపీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి కరాటే మాస్టర్ వసంత్ కుమార్ ఇతర ఇన్స్పెక్టర్లు మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా వడ్డీ దందా...

**మెదటి పేజీ తరువాయి..**ప్రభుత్వానికి పన్నురూపంలో రావాల్సిన టాక్సులు చెల్లించకుండా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వేలాది మంది వడ్డీ వ్యాపారులు చిట్స్, ఫైనాన్స్ వ్యాపారం జోరుగా నడిపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే రోడ్లపైనే వీరి వ్యాపారం లక్షల్లో కొనసాగుతుంది. జలగల్లా పేద ప్రజల రక్తం పీలుస్తూ వడ్డీలు వసూలు చేస్తున్న వారిని పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి పన్ను రూపంలో రావాల్సిన ఆదాయం రోజు రోజుకు తగ్గిపోతుంది. జిల్లాలో అధిక శాతం వడ్డి తీసుకొనే వారిలో ఎక్కువ శాతం చిరు వ్యాపారులు మాత్రమే ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనిపై సంబంధిత పోలీసులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదంటే.. అధికారుల నిఘా ఏ మేరకు పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 5 వేల నుంచి రూ. 1లక్ష రూపాయల వరకు అప్పులు ఇస్తున్నారు. జిల్లాలోని వడ్డీ వ్యాపారులు అధికశాతం వడ్డీ మొదలే తీసుకొని వడ్డి వ్యాపారాన్ని నడిపిస్తున్నారు.

**ప్రధాన ప్రాంతాలైనా...**

జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల డివిజన్, మండల కేంద్రాలు, పట్టణ, గ్రామాలను ఎంచుకొని వ్యాపారులు దందాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఫైనాన్సు, వడ్డీ వ్యాపారుల వద్ద ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండానే వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారని వీరి బారిన పడిన బాధితులు ఆరోపిస్తున్నారు. ఇందులో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కాగా మరికొందరు పలు డిపార్టమెంట్లలో పనిచేసే వారు నడుపుతున్నారు. ఈ ప్రాంతాల్లో మిర్చీ బండ్లు, హెూటళ్ళు, బేకరీలు, పండ్లు, కూరగాయలు, టీస్టాల్లు, ఫుట్ పత్ వ్యాపారం చేసుకొనే చెప్పుల షాపుల వారు, ఆటోవాలాలు మొదలుకొని ప్రతీ ఒక్కరు వీరి బారిన పడుతున్నారు. రోజు ఫుట్ పాత్లపై వ్యాపారం చేసుకొనే చిరు వ్యాపారులు రోజువారీ వాయిదాలలో చెల్లించే విధంగా వడ్డీ వ్యాపారుల వద్ద అప్పుగా తీసుకుంటున్నారు. రూ.10 వేలు అప్పుతీసుకొంటే వడ్డీ కింద రూ.15 వందల నుంచి రూ 2 వేల వరకు వడ్డీ కింద ముందుగా పట్టుకుంటారు. రూ.8 వేలు మాత్రమే చిరు వ్యాపారులకు ఇస్తారు. వీటిని రోజుకు రూ.100లచొప్పున వంద రోజుల్లో రూ. 10 వేలు వసూలు చేస్తున్నారు. జిల్లాలో అధిక వడ్డీలు వసూలు చేసే వడ్డీ వ్యాపారుల్ని అరికట్టాల్సిన అధికారులే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. తాము రోజంత కష్టపడి వచ్చిన డబ్బంతా వడ్డీ వ్యాపారులకే కట్టడానికి సరిపోతుందని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు అధిక వడ్డీలు తీసుకుంటున్న వారిపై చర్యలకు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**వడ్డీ వ్యాపారులకు..**

జిల్లాలో అధిక వడ్డీలు తీసుకొనే వడ్డీ వ్యాపారుల పై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు చిరు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. వడ్డీ వ్యాపారులు, ప్రైవేటు ఫైనాన్సర్లు తమను వేధిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా గుట్టు చప్పుడు కాకుండా వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని భాధిత కుటుంబాల సభ్యులు కోరుతున్నారు.

**పర్యవేక్షణలోపం..**

ఫైనాన్స్, చిట్స్ సంబంధిత లావాదేవీలపై ఎప్పటికప్పుడు జిల్లా చిట్స్ రిజిస్ట్రార్ పర్యవేక్షణ ఉండాలి. కానీ చిట్స్ రిజిస్ట్రార్ అధికారులు కార్యాలయాలను వదిలి ఎన్నడూ చిట్స్ అండ్ ఫైనాన్స్ నిర్వహణపై తనిఖీలు చేసిన పాపాన పోవడంలేదు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. జిల్లాలో ఇటీవలి కాలంలో ఫైనాన్స్, చిట్స్ దందాలు చేస్తున్న వారి ఆగడాలు మితిమీరి పోతున్నాయి. రెండుమూడు రోజుల్లో డబ్బులు చెల్లించకుంటే ఇంటి వద్దకు వచ్చి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 17 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరం పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 17 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు ,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి త్వరగా పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచ కుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారు



లను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత,బి.రాజగౌడ్, జగిత్యాల,మెట్పల్లి, కోరుట్లఆర్డీఓలు మధుసూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధి కారులు,తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్ష కులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 17 :** జగిత్యాల అర్బన్ పీఎంశ్రీ దరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాల్య వివాహ చట్టం-2006,పోక్సో చట్టం-2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలుపై అవగా హన కల్పించి,బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్స రాలలోపు అమ్మాయికి 21 సంవత్సరం లోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల



వరకు జరిమానా విధించబడుతాయ న్నారు.బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని,ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని,గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాలబాలికలు మత్తుకు బానిస అవ్వడం, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, 18 సంవత్సరాల లోపు బాలబాలికల రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100 1 సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బాల్య వివాహాలులేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీఎం జిల్లా పరిషత్ దరూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు అమర్ నాథ్ రెడ్డి,ఐసీడీస్ సూపర్వైజర్ స్వరూప రాణి,లహరి, అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశా వర్కర్ అంజలి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి,శ్రీలత,గంగయ్య,పవన్,షకీల్, ప్రభాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పిఆర్.బిఎం విద్యార్థి ఎంపిక

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, నవంబర్ 17 :** కోరుట్ల పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో పి.ఆర్.బి.ఎం జూనియర్ కాలేజ్కు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థి జి. ధనుష్ ప్రతిభ కనబర్చి మొదటి స్థానం సాధించాడు. తన అసాధారణ ప్రతిభతో జిల్లా చాంపియన్షిప్ ను కైవసం చేసుకున్న ధనుష్, రాష్ట్రస్థాయి




పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ధనుష్ సాధించిన ఈ ఘనత, విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభకు నిదర్శనమని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు పి.ఆర్.బి.ఎం సంస్థ నిరంతరం ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పట్ల కళాశాల కట్టుబడి ఉండటమే ఇలాంటి విజయాలకు కారణమన్నారు. అనంతరం కళాశాల తరపున ధనుష్ను సన్మానించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలను సాధించాలని సిబ్బంది, సహ విద్యార్థులు ధనుష్ కు శు భాకాంక్షలు తెలిపారు.

# ఈవీఎంల గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 17 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ గల ఈవీఎంలను భద్రపరిచిన గోదాంను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ప్రతినెల ఈవీఎంల తనిఖీ లో భాగంగా గోడౌన్లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో సాదాబ్ హకీమ్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.

# సర్దార్ వల్లబాయ్ పటేలు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి,జగిత్యాల,నవంబర్ 17 :** ఐక్యత మార్చ్ను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సర్కిల్లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పటేల్ చేసిన కృషి వల్లనే సమైక్య భారతదేశ సాధ్యమైందని, దేశంలోని 562 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా, హెూం మంత్రిగా సేవలందించారని, నిజాం నిరంకుశ పరిపాలన నుండి సైనిక చర్య ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించి స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, సురక్ష సమితి ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కార్యదర్శి సింగం గంగాధర్, బాసెట్టి ప్రభాకర్, కొత్తకొండ బాలన్న, నరేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల చేయూత



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 17 :** భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థుల భోజన హెూల్ కు తలుపులు లేవని తెలుసుకొని రెండు ఇనుప తలుపులు చేయించి ఆదర్శంగా నిలిచారు. పాఠశాలకు చేయూతను అందించిన పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకటరమణి, తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తీగల విష్ణు,వెంకట కృష్ణ, విజయ్, వెంకటేష్, బాబాఖాన్, పాఠశాల మాజీ యాజమాన్య కమిటీ చైర్మెన్ జక్కుల రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, వేణు, సంజయ్, శంకరయ్య, రాజగోపాల్, సురేష్, హుస్సేన్, వంశీ, కమారుద్దీన్, భవాని, పుష్పలత, శైలజ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో శాతవాహన జిన్నింగ్ మిల్ బంద్

**-సీసీఐ, సీసీఎస్ నూతన నిబంధనలతో మిల్లర్లు ఆందోళన**

**-వర్గాలతో దెబ్బతిన్న పత్తి రైతులకు మరో ఎదురుదెబ్బ**

**చురకలు ప్రతినిధి, ఎండపల్లి, నవంబర్ 17 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలోని శాతవాహన జిన్నింగ్ మిల్ సోమవారం నుంచి బంద్ ప్రకటించడం స్థానిక పత్తి రైతుల్లో తీవ్ర ఆందోళన రేవుతోంది. ఇటీవలే వరుస వర్గాలతో పత్తి పంట భారీగా నష్టపోయిన నేపథ్యంలో రైతులు ఏదోలా కొంత మొత్తాన్ని రికవరి చేసుకోవాలనుకునే సమయంలో జిన్నింగ్ మిల్ మూతపడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సీసీఐ, సీసీఎస్ అమలు చేస్తున్న కొత్త నిబంధనలు జిన్నింగ్ మిల్లులకు భారీ భారం మోపుతున్నాయని మిల్లర్లు సేర్కొంటున్నారు. నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు విధానం,చెల్లింపుల పద్ధతుల్లో వచ్చిన మార్పులతో మిల్లులు కార్యకలాపాలు కొనసాగించలేని స్థితికి చేరుకున్నాయని తెలిపారు.మిల్లులు బంద్ కావడంతో నష్టాల్లో ఉన్న రైతులు మరింత సంక్షోభంలోకి నెట్టబడ్డారు.పత్తి కొనుగోళ్లలో ఏర్పడ్డ ఇబ్బందులను నివారించేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సీసీఐ-సీసీఎస్ నిబంధనలను పునఃపరిశీలించాలని మిల్లర్లు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శం

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, నవంబర్ 17 :** మాజీ సీఎం కేసిఆర్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శమని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమ వారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండలానికి చెందిన 35 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.7 లక్షల 98వేల విలువ గల చెక్కులను ఆయన లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన విప్లవాత్మక మార్పులు మాజీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ సంకల్పంతోనే సాధ్యమ య్యాయని పేర్కొన్నారు. కే.సీ.ఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పేద ప్రజల జీవన ప్రమాణాలను మార్చిన పథకాలన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినవేనని గుర్తు చేశారు. మాత శిశు మరణాలను తగ్గించేందుకు ప్రవేశపెట్టిన పోషకాహార కిట్ పథకాన్ని నిలిపివేయడం దురదృష్ట కరమన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ మంచి నీరు చేరిందని, బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్ర జీడీపీ దేశంలో అగ్రస్థానానికి చేరిందని గుర్తుచేశారు.విద్యా రంగ అభివృద్ధికి రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా,రాష్ట్రవ్యాప్తంగా 200 మైనారిటీ గురుకులాలను స్థాపించిన ఘనత కూడా బీఆర్ఎస్కే దక్కుతుందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఘనవిజయంతో గెలిపించి, కేసీఆర్ సంక్షేమ పాలనను మళ్లీ తెచ్చేందుకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ పిలుపునిచ్చారు. కేసీఆర్ పరిపాలనా దృష్టి,దూరదృష్టి, సంక్షేమం పై కట్టుబాటు రాష్ట్ర అభివృద్ధికి పునాది అయిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# బసవ పున్నయ్యపై చర్యలు తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి, మహబూబ్‌నగర్,నవంబర్ 17 :** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పొలిట్ బ్యూరో నాయకుడు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు కిల్లె గోపాల్, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఏ. రాములు లను (తెలంగాణ వర్కిం గ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్) రాష్ట్ర హడహాక్ కమిటీ కో కన్వీనర్ డా. బండి విజయ్ కుమార్, ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ మహారాజ్, జిల్లా కమిటీ నాయకులు విష్ణు లు కలిశారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి కు హాజరైయ్యారు. ఇటీవల రాష్ట ఫెడరేషన్ లో జరిగిన విషయాల పరిణామాలపై సిపిఎం నాయకులకు పూర్తిగా బండి విజయ్ కుమార్ విరించారు. బసవ పున్నయ్య వల్ల అనేక విచ్చిన్న పరిస్థితులు నెలకొన్నాయని వివరించి ఆయనపై తగిన విదంగా విచారణ జరపాలని కోరారు. స్వంత నియంత్రుత్వ పోకడలు, పెడదోరణలు, చెలామని పెరిగిపోయిందని వివరించారు. తక్షణమే బసవ పున్నయ్య వ్యవహార శైలిని అనేకసార్లు మార్చుకోవాలని తెలిపిన మారలేదని ఈ సందర్బంగా నాయకులు గుర్తు చేశారు. నన్నెవరూ ఏమి చేయలేరు నేనే బాస్ అనే పోకడ పెరిగిందని తను స్వార్థం పెరిగి అనేక అక్రమాలు సంఘంలో జరిగాయాని గుర్తు చేసి వివరించారు పార్టీ రాష్ట్ర స్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ నాయకులు కోరారు.ఈ సందర్బంగా సిపిఎం నేతలు మాట్లాడతూ ఇలాంటి పరిణామాలను కచ్చితంగా పార్టీ లో చర్చించి తగిన విదంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. సిపిఎం నాయకులను కలిసిన వారిలో పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను వేధిస్తున్న కొడుకులు



**-ఎస్పీ, ఆర్డీవోలకు ఫిర్యాదులు**

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 17 :** కడుపున పుట్టిన పిల్లలే వృద్దాప్యంలో ఉన్న తల్లి దండ్రులను వేధింపులకు గురిచేస్తూ, చంపుత మని బెదిరిస్తూ, చివరకు ఇంట్లోంచి గెంటి వేస్తున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నర్సవ్వ(80) అనే వృద్దురాలిని ఆమె నడిపి కొడుకు, కోడలు తన స్వంత ఇంటి లోనుంచి కొట్టి గెంటి వేశారని, రాయికల్ మండలం చింతలూర్ కు చెందిన అనుపురం నాగయ్య, గంగవ్వ అనే వృద్ధ తల్లి దండ్రులను రెండో కుమారుడు పోషించకుండా తండ్రి పేరిట ఉన్న భూములను తన పేరిట పట్టా చేయాలని తరుచు గా దాడులు చేస్తున్నాడని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంకు వెళ్లి ఫిర్యాదు చేశామని ఆ వృద్ధులు తెలిపారు. వారి వెంట సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, గౌరి శెట్టి విశ్వనాథం, రాధ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో వేలం పాటలు ?

**-చికెన్,మద్యం,కూల్ డ్రింక్స్ అమ్మకాలకు విడిసి అనుమతి**

**-వేలంతో సమకూరిన రూ. 4,55 లక్షలు ఆదాయం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (17) :** అభివృద్ధి పేరిట నిధుల సమీకరణ కోసం గ్రామ అభివృద్ధి కమిటీ(వీడీసీ)లు గ్రామాల్లో ప్రభుత్వాలకు ధీటుగా సమాంతర పాలన నడిపిస్తున్నాయి. చట్టబద్ద మా, చట్టవిరుద్ధమా అనేది వాటికి అవసరం లేదు .తాము చెప్పిందే వేదం..చేసేదే శాసనం అనే తరహా లో వ్యవహారిస్తున్నాయి. బెల్టు షాపులు, చికెన్ సెంటర్లు,కూల్ డ్రింక్స్ షాపులు నిర్వహణకు తదితర వాటికి వేలం పాటలు నిర్వహించి ఆదాయం సమకూర్చుకోవడం లో పలు వీడీసీలు ప్రయత్నిస్తున్నాయి. గ్రామాలలో విడిసి కట్టుబాటులతో చిన్న చితకా వ్యాపారాలు చేసుకునే ప్రజలు విడిసి కట్టుబాట్లతో తీవ్ర ఇక్కట్లకు లోనవుతున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని పోలిస్ స్టెషన్ కు కుత వేటు దురం లో అదివారం మద్యం (బెల్టుదుకాణం), చికెన్,కుల్ డ్రింక్స్ కోసం గ్రామనికీ చెందిన ఓ వ్యక్తి రూ.4.10 లక్షలు,చికెన్ కోయటం కోసం రూ.45 వేలు చెల్లింపు చేసి సవత్సర కాలం విక్రయాలు చేసుకోవటం కోసం వేలం పాట దక్కించుకున్నారు.ఈతంతు గ్రామనికీ చెందిన ప్రజాప్రతినిధుల సమక్షంలో జరగగా గ్రామ అభివృద్ధి,అలయాల జాతర ల పెరిట వేలం పాటలు వేస్తున్నమని హుందాగా చెప్పుకోవటం కోసమెరుపు.

## అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**చురకలు విలేఖరి,పెగడపల్లి,నవంబర్ 17 :** అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో అఖిల భారత యాదవ మహాసభ పెగడపల్లి మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు.పెగడపల్లి మండల గౌరవ అధ్యక్షులుగా పలుమార్ విజయ్ యాదవ్,అధ్యక్షులుగా గంగుల కొమురెల్లి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా బల్కం కుమారస్వామి యాదవ్, ఉపాధ్యక్షులుగా నెత్తట్ల రాజేశం యాదవ్,మారం కొమురయ్య యాదవ్,కనకయ్య యాదవ్,తొట్ల వీరేశం యాదవ్, కార్యదర్శిగా దండవేణి మల్లేష్ యాదవ్,వీరనవేణి గంగాధర్ యాదవ్, అధికార ప్రతినిధిగా పాశం తిరుపతి యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బినవేని ముఖేష్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు రేపటి శేఖర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి కుంభ మహేష్ యాదవ్, అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తల్లి,కూతురి చేతిలో అల్లుడి హత్య



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 17 :** యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలంలోని కొత్త ధామ్ రాజ్ పల్లి ఇందిరమ్మకాలనీలో చోటుచేసుకుంది. మొదట సహజ మరణమని భావించిన ఈ ఘటన, దర్యాప్తులో మాత్రం కుటుంబ కలహాలతో హత్యగా బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,ఇంటి ఖర్చుల విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి.ఈ కలహాలు రోజురోజుకూ తీవ్రమవుతుండగా, ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో భర్త భూమేష్ (31) ను చంపేందుకు భార్య విజయం, తన తల్లి లక్ష్మి సహాయంతో చున్నీతో గొంతు బిగించి హతమార్చినట్లు దర్యాప్తులో తేలింది.అనంతరం ముక్కుముసుకుని చనిపోయినట్లుగా కనిపించేందుకు శవాన్ని వాకిట్లో పడేశారని పోలీసులు వెల్లడించారు.మేనల్లుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెట్‌పల్లి సీఐ అనిల్, మల్లాపూర్ ఎస్ఐ రాజు తెలిపారు.

# జనావాసాల్లో వైన్ షాప్ అనుమతిని రద్దు చేయండి

## -ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కశ్మీర్ గడ్డ వాసులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 :** నగరంలోని కశ్మీర్ గడ్డ ప్రాంతంలో టూ టౌన్ ఎదురుగా, ఆర్బీ స్వీట్ హౌస్ పక్కన ప్రముఖ విద్యా సంస్థలు, మస్జిద్, ప్రార్థన ఆలయాలకు అతి సమీపంలో,ముఖ్యంగా జనవాసాలో ,, బార్/వైన్ దుకాణం తెరవడాన్ని వ్యతిరేకిస్తూ, సోమవారం కశ్మీర్ గడ్డ నివాసులు, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులు షేక్ షబ్బీర్,ఖాజా షా నవాజ్, సాజిద్ ఖాన్ లు మాట్లాడుతూ...తమ కాలనీ ప్రశాంతమైన ప్రాంతం,ఇక్కడ పిల్లలు, సీనియర్ సిటిజన్లు,మహిళలు పెద్ద సంఖ్యలో ఉంటారు.ప్రస్తుతం ఏర్పాటు చేయబోయే వైన్స్ సమీపంలో ఒక మసీదుతో పాటు ప్రముఖ విద్యాసంస్థలు స్కూళ్లు,కళాశాలలు ఉన్నాయి. విద్యార్థులు,కుటుంబాలతో నిత్యం జన సాంద్రత ఎక్కువ ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం తెరవడం అశాంతికి దారితీస్తుంది. నివాస యోగ్యత కలిగిన ప్రదేశంలో బార్/వైన్ దుకాణం ద్వారా నిత్యం మద్యం సేవించే మందుబాబుల ఆగడాల తో కుల,మత పరమైన గొడవలు జరిగే ప్రమాదం ఉంది. ఈవైన్ షాపు ఏర్పాటుతో మహిళలు, పిల్లలు,వృద్ధులకు భద్రతా సమస్యలు తలెత్తుతాయి. సమీపంలో ప్రార్థనా స్థలం (మసీదు) ఉండటం వల్ల ఈ ప్రదేశం ఒక వర్గం మనోభావాలను దెబ్బతీస్తుం దన్నారు. మునిసిపల్,ఎక్సైజ్ మార్గదర్శ కాల ప్రకారం,మద్యం దుకాణాలు సాధారణంగా పాఠశాలలు, మతపరమైన సంస్థలు,జనసాంద్రత కలిగిన ప్రదేశాల్లో ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా..అధికార యంత్రాంగం పెడచెవిన పెట్టడం శోచనీయమన్నారు.ఈప్రాంతంలో బాలికల హాస్టళ్లు,కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయని..దీని వలన బార్/వైన్ దుకాణంతో పాటు వైన్ సిట్టింగ్ ఏర్పాటుతో,స్థానిక ప్రజలకు,ప్రజా రవాణాకు నిత్యం అసౌకర్యంగా మారుతుంది.కావున కలెక్టర్ స్పందించి తక్షణమే ఈవైన్స్ షాపు అనుమతులను రద్దు చేయాలని,ఈవైన్ షాప్‌ను మరో చోటుకి తరలించేలా చర్యలు తీసు కోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో షేక్ మహబూబ్ పాషా,ఖాజా జమాలొద్దిన్, జి. కృష్ణ, డాక్టర్ జయంతి,ఖాజా మినహజోద్దీన్ అక్తర్ అలీ,యూసుఫ్, హాబీబ్,హాజీ తదితరులు ఉన్నారు.

# ఖని విద్యార్థినికి బంగారు పతకం

## -ఏఐలో ప్రతిభ కనబరచిన సింగరేణి కార్మికుడి తనయ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 17 :** పెద్దపల్లి జిల్లా గోదావరి చెందిన మోనా ఏఐలో ప్రతిభ కనబరిచి గోదావరిఖనికే వన్నె తెచ్చింది. హుజురాబాద్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని కైలాస మోనా జెఎన్‌టీయు ఆఫిలియేటెడ్ కాలేజీలన్నింటిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి బీ.టెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్) విభాగంలో బంగారు పతకం సాధించింది.సింగరేణి ఆర్‌జి-3 ఏరియా ఓసీపీ-2లో డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్న కైలాస లక్ష్మీకాంతరావు-సంధ్యారాణి దంపతులు గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలో నివసిస్తున్నారు. వారి ద్వితీయ కుమార్తె మోనా చిన్ననాటి నుంచే చురుకుదనంతో చదువులో ముందంజలో ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.నాలుగో తరగతిలోనే ప్రతిభ కనబర్చిన మోనాను స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి, తల్లిదండ్రులుగా తమను సన్మానించిన విషయాన్ని వారు గుర్తుచేసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ కోర్సులో ప్రవేశం పొందినప్పటి నుంచే మోనా పట్టుదలతో పాఠ్యాంశాన్ని ఆకళింపు చేసుకుందని, కళాశాల అధ్యాపకుల సూచనలతో పాటు స్వయంగా గూగుల్ ద్వారా విషయ పరిజ్ఞానాన్ని మరింత విస్తరించుకుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు.కళాశాల యాజమాన్యం అందించిన సహకారం, ప్రత్యేక శ్రద్ధ మోనా విజయానికి ప్రధాన కారణమని అన్నారు.ఈ సందర్భంగా మోనా మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ హెడ్, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానంది. తల్లిదండ్రులు, అక్కయ్య,మేనమామలు, సహాధ్యాయులు అందరి సహకారం తనకు బలాన్ని



చ్చిందని తెలిపింది.కాగా కిట్స్ కళాశాల యాజమాన్యం మోనాను అభినందించింది.త్వరలో జరగనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మోనాకు బంగారు పతకాన్ని ప్రదానం చేయనున్నట్లు తెలిపింది.

# ఈ నెల19న బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి




**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 17 :** వీణవంక మండల కేంద్రంలో సోమవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అధ్యక్షతన బిజెపి ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఇంచార్జీ నరసింహ రాజు హాజరై మాట్లాడుతూ.. నవంబర్ 19న హుజురాబాద్ లో పోలింగ్ బూత్ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా "కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొంటారు.మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు రాజు,మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,గొడుగు వినోద్, శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి, అమృత ప్రభాకర్,అప్పని కొమురయ్య, మారం తిరుపతి రెడ్డి, దాసారపు శ్రీనివాస్, ఎల్లగౌడ్,కుమారస్వామి, మధునయ్య, స్వామి, దామోదర్, అశోక్, తోడేటి శ్రీనివాస్, రాకేష్ పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామి వారి దివ్యాశీస్సులతో కార్తీక దీపోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 17 :** స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర కార్తీక బహుళ అమావాస్య పర్వదినమైన గురువారం, 20 నవంబర్ 2025న సాయంత్రం ఐదు గంటలకు రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి జక్కుల చెరువు వద్ద శ్రీ కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.ఈ పుణ్యకార్యక్రమంలో హంపీ పీఠాధీశులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారు స్వయంగా విచ్చేసి భక్తులకు దివ్యానుగ్రహ సందేశం అందించనున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, దీపాలంకరణ వంటి విశిష్ట కార్యక్రమాలు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ రాచర్ల విశ్వనాథ శర్మ గార్ల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడును.ఈ మహోత్సవంలో భక్తజనులు సకుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలను పొందవలసిందిగా ఎల్లారెడ్డిపేట మండల హిందూ ఉత్సవ సమితి, గొల్లపల్లి, బొప్పాపూర్ గీత మందిర్ వారు కోరారు.

# "ప్రజావాణి"కి 288 దరఖాస్తులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మి కిరణ్,మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పేదలకు చిరుకానుక



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 17 :** రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబుల సహకారంతో'దుద్దిళ్ల' చేయూత ద్వారా సహాయ సహకారాలు చిరు కానుక అందజేయడం జరుగుతుందని కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పేర్కొన్నారు. ఇటీవల మండల కేంద్రంలోని సుభాష్ నగర్‌కు చెందిన మేకల వెంకటలక్ష్మి అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మృతి చెందింది.దీంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి బియ్యాన్ని వైనాల రాజు దుద్దిల్ల చేయూత ద్వారా అందించారు.ఆపదలో ఉన్నవారికి ఆదుకునేందుకు దుద్దిల్ల చేయూత ప్రారంభించడం జరిగిందని వైనాల రాజు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు ల అండదండలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను స్వయంగా తీసుకెళ్లి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇది నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూంపల్లి రాజయ్య, మురళి మనోహర్రావు,అనబోయిన సదయ్య,కొంతం శ్రీనివాస్,లల్లు,బొజ్జ సతీష్, కామెర నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 17 :** కమాన్‌పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివార స్వామి వారిని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమ వారం దర్శించుకున్నారు. ఆయనను వేద పండితులు మంత్రోచ్ఛావాలా మధ్య పూర్ణ కుంభాభిషేకంతో పలికారు. అనంతరం స్వామివారి వద్ద అభిషేకం చేశారు.స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని వెంకటయ్య అన్నారు.ఈ సందర్భంగా వెంకటయ్యను ఆలయంలో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కమిషన్ సభ్యులు కే నీలాదేవి కొంకటి లక్ష్మీనారాయణ జిల్లా శంకర్ రేణిగుంట్ల ప్రవీణ్ నీనావత్ రాంబాబు తదితరులు ఉన్నారు.

# పంట మార్పిడి చేయండి అధిక దిగుబడి పొందండి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 17 :** రైతులు పంట మార్పిడి చేసి అధిక దిగుబడి పొందాలి అని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం,అప్పన్న పేట సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం రోజున సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు పాల్గొన్నారు. తదుపరి పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి,దేవునిపల్లి,రంగాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని చెప్పారు. పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములుగా మారే అవకాశం లేదని చెప్పారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని చెప్పారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు జిల్లా వ్యవసాయ అధికారులు,పరిశోధకులు మరియు సింగిల్ విండో చైర్మన్,డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి ప్రభుత్వంపై ఉద్యమాలకు కమ్యూనిస్టులు సిద్ధం కావాలి

**-ఎర్రజెండాలన్నీ ఏకమైతేనే దేశంలో ప్రజాస్వామ్య లౌకిక వ్యవస్థ పరిరక్షించబడుతుంది**

**-సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 :** అబద్దాల పునాదులపై ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం దేశంలోని సంపదనంతా కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు దోచిపెడుతుందని, బిజెపి దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య,రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం ఎర్రజెండాలన్నీ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయడం కోసంఈనెల 15న జోడే ఘాట్‌లో ప్రారంభమైన ప్రచార జాత నేడు కరీంనగర్‌కు చేరుకోవడం జరిగింది. జాతాకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ లతో పాటు జాతాలో వస్తున్న రాష్ట్ర నాయకులకు సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో పద్మనగర్‌లో ఘన స్వాగతం పలికి,పూలమాలలు వేసి ఎర్ర కండువాళ్ళతో స్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్‌నేత చాడ వెంకటరెడ్డి ఎగురవేశారు. శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు నినాదాలు చేస్తూ పద్మ నగర్ నుండి రాంనగర్, మంకమ్మతోట, గీతాభవన్ చౌరస్తా వరకు సిపిఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. గీతా భవన్ చౌరస్తా వద్ద పార్టీశ్రేణులను, ప్రజలనుద్దేశించి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సిపిఐ ఆవిర్భవించిందని,కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడుతూ పెట్టుబడి దారీ విధానానికి,వర్గ దోపిడీకి వ్యతిరేకంగా సమాజంలో అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం ఆవిర్భవించిన పార్టీ సిపిఐ అని,వందేళ్లుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని దేశ ప్రజానీకానికి బాసటగా నిలుస్తూ,సమస్య ఎక్కడ ఉన్నా అక్కడ ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షపాతిగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. దేశంలో 12 సంవత్సరాలకు పైగా దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడి దారులకు,కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నాడని,దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి,టెలికాం, రైల్వే విమానయాన సంస్థలతో పాటు అనేక సంస్థలను ప్రైవేటు పరం చేసి అదానీ, అంబానీ లాంటి వారికి కట్టబెడుతూ దేశ సంపదనంతా నిర్వీర్యం చేస్తున్నాడని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి విధానాలను ఎదుర్కోవడానికి దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకమై ఉద్యమాలు నిర్వహించి పాలకుల మెడలు వంచాలని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్య,లౌకిక వ్యవస్థల పరిరక్షణ కోసం రానున్న రోజుల్లో ఎర్రజెండాలన్నీ ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే దేశంలో సిపిఐ ఆవిర్భవించిందని, మార్క్సిజం లెనినిజం సిద్ధాంత పునాదులపై ఏర్పడ్డ సిపిఐ నిరంతరం ప్రజోద్యమాలు నిర్వహిస్తూ ఉందని, 2024 డిసెంబర్ 26 నుండి 2025 డిసెంబర్ 26 వరకు సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా వందేళ్ళ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని,ఈ నేపథ్యంలో డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దేశం నలుమూలల నుండి లక్షలాదిమంది తరలి రానున్నారని ఆ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో రాష్ట్ర జాతాలు పర్యటిస్తున్నాయని, కమ్యూనిస్టు శ్రేణులు ఖమ్మంలో బహిరంగ సభకు కమ్యూనిస్టు శ్రేణులు కదలి రావాలని శ్రీనివాసరావు,శంకర్ పిలుపు నిచ్చారు. జాతాలో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,రాష్ట్ర నాయకులు రెహ్మాన్,కన్నం లక్ష్మీనారాయణలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్ ,బోయిని అశోక్,పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు,కటికరెడ్డిబుచన్నయాదవ్, న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ కొట్టే అంజలి ,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి,బండ రాజిరెడ్డి, మచ్చ రమేష్, బామండ్ల పెల్లి యుగేందర్ ,పిట్టల శ్రీనివాస్,బూడిద సదాశివ, నాయకులు కాశెట్టి లక్ష్మణ్,అలిశెట్టి భారతి, కసిబోజుల సంతోష్ చారి,చెంచల మురళి, గామినేని సత్యం,రాము, సత్యనారాయణ,మమత తదితరులు పాల్గొన్నారు.




# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సహన రెడ్డికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) నవంబర్ 17 :** పీజీ జనరల్ మెడిసిన్‌లో రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాధించిన సహన రెడ్డిని ఆదివారం సాయంత్రం మంథని రెడ్డి సంక్షేమ సంఘం భవనం లో రెడ్డి సంఘం అధ్యక్షులు ముసుకుల సురేందర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పీజీ జనరల్ మెడిసిన్ లో 9వ ర్యాంకు సాధించిన సహన రెడ్డిని అభినందించారు. ఇదే పట్టుదలతో చదివి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సహనారెడ్డిని ఇప్పటి యువత ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి అఖిల్ గౌడ్ కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 17 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బి ఆర్ఎస్వి యువ నాయకుడు అఖిల్ గౌడ్ తండ్రి ఇటీవల మరణించిగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట కెడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, సురేందర్ రెడ్డి, తిప్పని ప్రశాంత్ గౌడ్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, సంపత్ రెడ్డి, జానీ తదితరులు ఉన్నారు.

# కనకదుర్గ సూపర్ మార్కెట్‌లో సోదాలు చేసిన సిసిఎస్ పోలీసులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కనకదుర్గ సూపర్ మార్కెట్ లో సోమవారం సిసిఎస్ పోలీసులు సోదాలు చేశారు. సూపర్ మార్కెట్లో నిషేధిత వస్తువులు అమ్ముతున్నట్లు సిసిఎస్ పోలీసులకు సమాచారం అందడంతో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. సిసిఎస్ పోలీసులు సూపర్ మార్కెట్లో సోదాలు చేస్తుండగా ఏమీ జరగనుందోనని వ్యాపారులు వినియోగదారులు ఆందోళన కు గురిఅయ్యారు. పోలీసులు సోదాలు చేసి అక్కడి నుండి వెళ్లి పోవడంతో పలువురు ఊపిరి పీల్చుకున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 17 :** గుంతల రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని రాయికల్ పట్టణంలోని రెండో వార్డు ప్రజలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ వెంకట్ కు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. రోడ్డు కిరువైపులా ఇంటి నిర్మాణాలు పూర్తయినప్పటికీ తమ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు వినతి పత్రాన్ని అందించినట్టు పేర్కొన్నారు. అధికారులు స్పందించి తమ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు రాకేష్ నాయక్,లక్ష్మీనారాయణ,రవి,రాధ,శంకర్,అశ్విని, లక్ష్మి, సులోచన,గంగు,రాజేశ్వరి,జలజ, పబ్బిత్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో కార్తీక చివరి సోమవార స్నానాలు

**-అంబరాన్ని తాకిన భక్త్యావేశాలు**



**రామ కిష్టయ్య సంగన భట్ల.....**

ధర్మపురి క్షేత్రంలో నిర్వ హిస్తున్న కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక చివరి సోమవారం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ,ఈ మాసంలోచేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీస్నానం, ఉపవాసం, పురాణ పఠనం,శ్రవణం, దీపారాధనం, దీప,దానం,తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ,దైవ పూజ,వన భోజనం కాగా,ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది.నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాలు చివరి రోజులు కావస్తున్నందున భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది.

**కార్తీక సోమవార ప్రత్యేకత**

కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఉంది.శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రి మైన దినం. జాతికుల రహితంగా ఈరోజంతా ఉపవాసం ఉండి నదీ స్నానమాచరించి, శక్తికొద్దీ దానధ ర్మాలు చేసి,శివుని బిల్వ పత్రాలతో పూజించి,అభిషేకించి,రాత్రి నక్షత్ర దర్శనానంతరం భజించి, భజించి రాత్రంతా జాగరణ చేసి,పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి.తెల్ల వారి నదీ స్నానం చేసి తిలాదానం,అన్నదానాలు చేయాలని వివరిస్తున్నాయి. సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది. సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో,అవిసె నూనెతో,విప్పనూనెతో లేదా అది మంగా అముదంతో దీపాలు వెలిగించాలని సోమవార వ్రతం వివరిస్తున్నది.

**సోమవార వ్రత సంప్రదాయాచరణ**

ధర్మపురి క్షేత్రంలో అనాదిగా కార్తీక సోమవార వ్రతాచరణ పాటించడం జరుగుతున్నది.సోమవారం సందర్భంగా ఏటా సుదూర ప్రాంతాలనుండి భక్తులు, సాంప్రదాయాచరణాసక్తులు రావడం పరిపాటిగామారింది.ఈ నేపథ్యంలోనే చివరి సోమవారం నదీస్నానం, దైవ దర్శ నార్థం అశేష భక్తులు క్షేత్రానికి అరుదెంచారు.ఉద యాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థా నంలోని ప్రధానాలయాలకు తరలి వెళ్ళారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, 'మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి పవిత్ర నదీ జలాలను తెచ్చి స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు.ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ,శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు ప్రసన్నాంజనేయ, శ్రీరామలింగేశ్వరాలయాలలో ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణా సక్తులైన భక్తులు పాల్గొన్నారు.మొక్కులు తీర్చు కున్నారు.దావస్థాన ప్రాంగణాంతర ఉసిరిక వృక్షంవద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొన రించారు. భక్తిపారవశ్యులైన ముత్తయిదువలు ఉసి ఒక చెట్టుచుట్టూ సనాత ఆచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు అర్పణార్థం వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలను ఆచరించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయ పద్ధతిలో పూజలను నిర్వహించారు.

# శివాలయాలకు కార్తీక శోభ

**-శివయ్యకు పంచామృత అభిషేకాలు**

**-ప్రత్యేక అలంకరణలో స్వామి వారు,అమ్మవారు**

**-11,365,1008 ఓత్తులు వెలిగించిన మహిళలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (17) :** కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా శివాలయాలకు కార్తీక శోభ నెలకొంది భక్తులు గోదావరి నదిలో పుణ్యసాన్నలు ఆచరించి సమీపంలోని శివాలయాలలో స్వామివారికి పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పుజలు నిర్వహించారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా,యమాపూర్, పక్కిర్ కొండాపూర్, వేములకుర్తి,బర్తిపూర్, ములరాంపూర్,ఎద్దండి,కోమటి కొండాపూర్,వర్షకొండ,కోజకొత్తూరు, కేశపూర్, డబ్బా, అమ్మక పేట్, ఇబ్రహీంపట్నం గ్రామాలలో శివాలయాలలో పంచామృత అభిషేకాలు అనతరం ప్రత్యేక అలంకరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసి భక్తులకు ప్రత్యేక హారతులు ఇచ్చి ఆశీర్వచనాలు చేశారు.మహిళలు పలు రకాల పిండి 11,365,1008 ఓత్తులు వెలిగించి మెక్కలు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామల ప్రజలు, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, నవంబర్ 17 :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం మెట్పల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెట్పల్లి మండలానికి చెందిన 66 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను మాజీ సీఎం కేసిఆర్ ప్రవేశ పెట్టి నిరుపేదలకు అండగా నిలిచారని, ఈ పథకాలతో లక్షలాది కుటుంబాలు లబ్దిపొందుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి, సాదీ ముబారక్ పథకాలతో పాటు తులం బంగారం ఇస్తామని మాట ఇచ్చి మాట తప్పారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పని చేసే నాయకుడు కేసిఆర్ అని, ప్రజా సమస్యల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, కేవలం మాటలు, ప్రచారాలకే పరిమితమవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముండల అధికారులు, మండల నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి లక్ష్మణ్ కుమార్ పర్యటన

**చురకలు విలేఖరి,పెగడపల్లి,నవంబర్ 17 :** తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేడు పెగడపల్లి మండలంలో పర్యటించనున్నట్లు పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్ సోమవారం ఒక ప్రకటణలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రతిపాదన మేరకు ల్యాగలమర్రికి చెందిన కుందేల లక్ష్మికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా నూతనంగా నిర్మించు కున్న ఇందిరమ్మ ఇంటిని ఉదయం 10:30ని.లకు ప్రారంభిచనున్నట్లు ,పెగడపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో 11 గం.లకు కళ్యాణ లక్ష్మిచెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాలలోని లబ్ధిదారులను సకాలంలో ఎంపీడీఓ కార్యాలయానికి తీసుకొని వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుర్ర రాములు గౌడ్ కోరారు.

## ఘనంగా గోదావరి మహాహారతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,నవంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి తీరంలో కార్తీకమాససోమవారం పురస్కరించుకొని శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు ఘనంగా గోదావరి మహాహారతి ఇచ్చారు.శ్రీ కోటేశ్వరస్వామికి పంచ అమృతాలతో అభిషేకం తోపాటు ప్రత్యేక పూజలు చేశారు.కార్తీక సోమవారం అధిక సంఖ్యలో భక్తులు గోదావ రిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారినిదర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి,ఆలయ ఈ ఓ కాంతా రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్. ధర్మకర్తలు.గుమ్ముల వెంకటేష్, మెరుగు శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శిగంద్ర శ్రీకాంత్ రావు, అర్చకులు సంజీవ్ శర్మ,నాగరాజు శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ ఎస్సైగా ఉదయ్‌కుమార్



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఉదయ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.వెల్గటూర్‌లో పనిచేసిన ఎస్సై ఉమాసాగర్ జగిత్యాల రూరల్‌కు బదిలీ కాగా ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఎస్సై ఉదయ్ కుమార్ వెల్గటూర్‌కు బదిలీ అయ్యారు.నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఉదయ్ కుమార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## విద్యార్థులకు ఆర్ట్స్ కాంపిటేషన్ అవార్డ్స్



**చురకలు ప్రతినిధి, హనుమకొండ, నవంబర్ 17 :** విద్యారణ్యపురిలోని ఏకశిల హై స్కూల్‌లో వి ఎస్ అకాడమీ ట్యుటోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ రంగోత్సవ ఆర్ట్ కంపిటీషన్ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.అందులో 38 మంది విద్యార్థులు ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ పోటీకి ఎంపిక కావడం గర్వకారణం.ఈ విశిష్ట విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి, వి ఎస్ అకాడమీ యొక్క మార్గదర్శకత్వం ప్రధాన ఆధారం.కిండర్ గార్టెన్ నుంచి ఇంటర్ వరకు వివిధ తరగతుల విద్యార్థులు పాల్గొని బహుమతులు,అచీవ్‌మెంట్ సర్టిఫికేట్లు,సర్ప్రైజ్ గిఫ్టులు,గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్,బ్రాంజ్ మెడల్ వంటి పురస్కారాలను సాధించారు.ఈ కార్యక్రమం లో వి ఎస్ అకాడమీ ట్యుటోరియల్ ఫౌండర్ శ్రీ తడూరి వేణుగోపాల్ స్వామి, ప్రిన్సిపాల్ తడూరి కల్యాణి,సమన్వయకర్త శ్రీ కరుణాకర్,సపోర్టర్స్ టి. విజయ్ కుమార్,జయశ్రీ,తో పాటు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు. విఎస్ అకాడమీ నిర్వహణ ఈ విజయాన్ని అందరి సహకారానికి అంకితం చేస్తోంది.

# చొల్లేటి కిషన్ రెడ్డి సేవలు మరువలేనివి

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**-పోతిరెడ్డి పేటలో కిషన్ రెడ్డి సంస్మరణ సభ**
**-హాజరైన పలువురు ప్రముఖులు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 17 :** మాజీ సర్పంచ్, ఎస్సారెస్పీ ఎల్ ఎం డి మాజీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నేత చొల్లేటి కిషన్‌రెడ్డి సేవలు మరువలేనివని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు.హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో సోమవారం కిషన్ రెడ్డి సంస్మరణ సభ జరిగింది. కిషన్ రెడ్డి పది రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కిషన్ రెడ్డి భార్య లావణ్య, కుమారులు వివేక్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, తండ్రి రామ్ రెడ్డి, కుటుంబ సభ్యులను కౌశిక్ రెడ్డి, బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే ఇనుగాల పెద్దిరెడ్డి,రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు.కిషన్ రెడ్డి చిత్రపటం వద్ద వారు నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కిషన్ రెడ్డి సంస్మరణ సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..కిషన్‌రెడ్డిలేని లోటు పూడ్చలేనిదని అన్నారు. ఆయన అందరితోనూ కలుపుగోలుగా ఉండేవారని,సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న నాయకుడని గుర్తు చేశారు. రెండుసార్లు సర్పంచ్ గా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతర పరితపించారని గుర్తు చేశారు. సామాజికంగా ఆయనకు విస్తృతమైన సంబంధాలు ఉన్నాయని, ఆయన హుజురాబాద్ క్లబ్ కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. ఎంతోమంది ప్రముఖ నాయకులతో ఆయన పని చేశారని, మచ్చలేని జీవితాన్ని గడిపారని అన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్గా కాకతీయ కాలువల మరమ్మతులకు కృషి చేశారని,ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందేలా కృషి చేశారని తెలిపారు.ఆయన తనతో ఎంతో చనువుగా ఉండేవారని,తాను కిషన్ అన్నను ఎంతో గౌరవించే వాడినని గుర్తు చేసుకున్నారు.ఆయన లేని లోటు హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీకి అలాగే తనకు,గ్రామానికి తీరనిలోటని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం కుటుంబ సభ్యులు కృషి చేయాలని వారికి తన మద్దతు ఎప్పుడు ఉంటుందని కౌశిక్ రెడ్డి తెలిపారు.మాజీ ఎమ్మెల్యే ఎన్నికల పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. నాడు ఎమ్మెల్యేగా ఉన్న తనతో కలిసి కిషన్ రెడ్డి పనిచేసారని గుర్తు చేసుకున్నారు. ఆయన తనకోసం ఎంతో శ్రమించేవారని అన్నారు. ఆయన లేని లోటు పుడ్చలేనిదని, వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, కట్టంగూరి రామచంద్రారెడ్డి,మాజీ సింగిల్ విండో, హుజురాబాద్ క్లబ్ అధ్యక్షులు, తుమ్మల శ్రీరామ్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, తక్కల్లపల్లి (కన్నూరు) సత్యనారాయణ రావు, గందె శ్రీనివాస్, ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, వ్యాపారవేత్త చొక్కారపు నరసయ్య, వర్ధినేని రవీందర్రావు, కళ్లెపు మోహనరావు, ఐరెడ్డి భాస్కర్ రెడ్డి, విద్యావేత్త మచ్చ నారాయణరెడ్డి, నామ లక్ష్మణరావు, గుడిపాటి జయపాల్ రెడ్డి, మంద సమ్మిరెడ్డి, మెరుగు రాజిరెడ్డి, మేకల రాజిరెడ్డి, ఎర్రం నారాయణరెడ్డి, జబ్బర్, పెండెం శ్రీనివాసరావు, కేతిరి శ్రీనివాసరెడ్డి, నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకరరావు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కులు బీసీలకే దక్కాలి

**-జమ్మికుంట సదస్సును విజయవంతం చేయండి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 17 :** బీసీల రిజర్వేషన్ల కోసం ఈనెల 29న మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట దినేష్ కన్వెన్షన్ లో నిర్వహించే బీసీ రిజర్వేషన్ల సదస్సును విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక, వివిధ రాజకీయ పార్టీలు, దళిత, ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో సదస్సు వాల్ పోస్టర్, కరపత్రాన్ని నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా విద్యా, గౌరవం, సంపద, అధికారానికి నోచుకోని బీసీ కులాలు ఇంకా ఉన్నాయని, చాలా కులాలు సామాజికంగా, రాజకీయంగా అణచివేయబడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ రంగం తో పాటు ఏ కీలక రంగంలోనూ బీసీలకు దక్కాల్సినంత వాటా దక్క లేదని ఇప్పుడు బీసీలు చైతన్యవంతమై గౌరవప్రదమైన జీవితం, స్థానాలను ఆకాంక్షిస్తున్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానం ప్రకారం కొంత ప్రయత్నం చేస్తున్నప్పటికీ, మిగతా రాజకీయ పార్టీలు వారి చిత్తశుద్ధి కనపర్చడం లేదని.. అందుకే అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకత్వం పార్టీలకతీతంగా చైతన్యవంతమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థల, చట్టసభల్లో తమ జనాభా దామాషాల్లో రిజర్వేషన్ల కొరకు కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని, రాష్ట్రంలోనే కాకుండా, కేంద్ర సంస్థల్లోనూ, ప్రైవేట్ రంగంలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, అత్యవసరంగా ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ప్రతి రాజకీయ పార్టీ బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని నాయకులు డిమాండ్ చేశారు. జమ్మికుంటలో ఈనెల 29న జరిగే సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల్లోని బీసీ నాయకులు, దళిత, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యకారులు, బీసీయేతర ప్రజాతంత్ర మేధావులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, నాయకులు గుంటి సామ్రాజ్యం, బండి రమేష్, కొలిపాక సారయ్య, మార్త రవీందర్, పులి జగన్నాథం వేల్పుల ప్రభాకర్, సాదుల వెంకన్న భీమోజు సదన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 :** కట్టరాంపూర్‌లోని కార్తికేయ నగర్ కాలనీలో చాలాకాలంగా పెండింగులో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యను సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పనులకు శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళు_న్నామని మున్సిపల్ సాధారణ నిధులతో పాటు సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు.స్థానికుల కోరిక మేరకు కార్తికేయ నగర్ నుండి అపూర్వ ఎంక్లేవ్ మీదుగా కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద



నర్సయ్య,నెల్లి నరేష్,దన్న సింగ్,బత్తిని చంద్రయ్య,గంగుల దిలీప్,విఠల్ రెడ్డి,సూర్య నారాయణ,సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేదనతో కూతురిని హత్య చేసి,
# కొడుకును హత్యాయత్నం

**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , నవంబర్ 17 :** కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్యాయత్నం మరియు హత్య కేసులో ప్రధాన నిందితుడిని సోమవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు అనవేణి మల్లేష్ (38) వాసవినగర్,వావిలాలపల్లి, కరీంనగర్‌లో నివాసముంటున్నాడు. ఇతని స్వగ్రామం లక్షెట్‌పేట మండలం, వెంకట్రావుపేట.

**కేసు వివరాలు**

నిందితుడు అనవేణి మల్లేష్, తన భార్య పోసవ్వతో 2009లో వివాహం చేసుకున్నాడు. వీరికి హర్షిత్ (కొడుకు), హర్షిత (కూతురు) అనే ఇద్దరు పిల్లలు జన్మించారు.దురదృష్టవశాత్తు, ఆ ఇద్దరు పిల్లలు చిన్న వయస్సులోనే మానసిక మరియు శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్నారు.వైద్య చికిత్స కోసం నిలోఫర్, ఉస్మానియా, నిమ్స్, నేషనల్ హ్యాండీక్యాప్డ్ హాస్పిటల్ (బోయినపల్లి), కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రులు, తిరుపతి బర్డ్స్ మరియు స్విమ్స్ వంటి అనేక ఆసుపత్రులలో పరీక్షలు చేయించినా,పిల్లల పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు.స్విమ్స్ వైద్యులు పిల్లల పరిస్థితి జీవితాంతం మారదని స్పష్టం చేయడంతో నిందితుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురై,ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.

**ఘటన జరిగిన తీరు**

ఈ నెల 15న మధ్యాహ్నం నిందితుడి భార్య శనివారం మార్కెట్‌కు వెళ్లిన సమయంలో,మొదట కూల్‌డ్రింక్ లో పురుగుల మందు కలిపి పిల్లలకు ఇవ్వడానికి ప్రయత్నించగా, వారు నిరాకరించడంతో ఆ ప్రయత్నం విఫలమైంది.అనంతరం, నిందితుడు ఒక కాటన్ టవల్‌ను రెండు ముక్కలుగా చేసి, వాటిని ఉపయోగించి కూతురు (హర్షిత) మరియు కొడుకు (హర్షిత్) మెడకు ఉరి వేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ చర్యలో కూతురు మరణించగా, కొడుకుపై హత్యాయత్నం జరిగింది. హత్య అనంతరం, నిందితుడు టవల్ ముక్కలను బయట పారవేసి ఇంటి నుంచి పారిపోయాడు.

**పరారీ, అరెస్ట్**

ఘటన తర్వాత నిందితుడు అదే సాయంత్రం కరీంనగర్ నుండి హైదరాబాద్ జెబీస్ చేరుకుని,అక్కడ రాయల్ లాడ్జ్‌లో రూమ్ తీసుకున్నాడు.మరుసటి రోజు మంచిర్యాలలో తిరుగుతూ, పోలీసుల భయంతో తలదాచుకునే ప్రయత్నం చేశాడు.పోలీసులు వెంటనే అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టగా, సోమవారం ఉదయం, కరీంనగర్ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

**కేసు నమోదు, స్వాధీనం**

ఈ ఘటనపై కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 439/2025, U/s 103(1), 109(1) బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయబడిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

**పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

నిందితుని మొబైల్ ఫోన్,రెండుబస్ టికెట్లు(కరీంనగర్–హైదరాబాద్, మార్గాలు)హత్యకు ఉపయోగించిన కాటన్ టవల్ ముక్కలు (నిందితుడు చూపించిన ప్రదేశం నుంచి పంచుల సమక్షంలో స్వాధీనం) నిందితుడిని చట్టపరమైన చర్యల నిమిత్తం రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# భోజనాలశాలకు భూమి పూజ

**-500లకు పైగా భక్తులు ఒకే సారి కూర్చొండి తినేవిధంగా భోజనశాల నిర్మాణం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 17 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ని సత్సంగ సధనంలో వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజుల పేరిట భోజనాల శాల నిర్మాణానికి సత్సంగ సధనం అద్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, బాల లక్ష్మి, దంపతులు భూమి పూజ చేశారు,500 లకు పైగా భక్తులు ఒకే సారి కూర్చొండి తినేవిదంగా బోజనశాల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు సత్సంగ సధనం శ్రీ గోవిందా రాజుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా తెలిపారు.భక్తుల దాతల ఆర్థిక సహాయం తో భోజనాల శాలను సకల హంగులతో నూతన నిర్మాణం చేపడుతామన్నారు.భూమి పూజ కార్యక్రమాన్ని

**హరేరామ హరే రామ**
**రామ రామ హరే హరే**
**హరే కృష్ణ హరే కృష్ణ**
**కృష్ణ కృష్ణ హరే హరే**

నామస్మరణమధ్యభూమిపూజ కార్యక్రమం కొనసాగింది.భూమి పూజ కార్యక్రమం లో సత్సంగ సదనం ప్రతినిధులు రాంరెడ్డి, గుండం రాజిరెడ్డి, ద్యాప దేవయ్య, గంప నాగేంద్రం గుప్తా,రాము గుప్తా,వెంకట్ రెడ్డి,బుస్స గంగాధర్ గుప్తా,బొమ్మగంటి వెంకన్న గుప్తా,జర్నలిస్టులు చేటుకూరికృష్ణమూర్తి గౌడ్ పెంటం శ్రీనివాస్, శ్యామంతుల అనిల్ కుమార్ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.